# ఉపాధి వేటలో సరిహద్దు దాటి..

- కూలి కోసం నాలుగు వందల కిలోమీటర్లు రాక
- ఇక్కడ పుష్కలంగా వ్యవసాయ పనులు
- మూడు నెలల పాటు కూలీ
- రోజుకు రూ. 500 సంపాదన



కూలీలు వేసుకున్న గుడిసెలు

నెన్నెల, నవంబర్ 19: మహారాష్ట్రలో కనీస కూలీ ప నులు కూడా దొరక్కపోవడంతో తెలంగాణకు వలస బా ట పడుతున్నారు. ఇక్కడ పంటలు పుష్కలంగా ఉండడంతో పొట్ట చేత పట్టుకొని వందల కిలోమీటర్ల దూరం నుంచి వందలాది మంది కూలీలు తెలంగాణకు వలస బాట పడుతున్నారు. పల్లెల్లో ఎక్కడ చూసినా పంటలు నిండుగా పండడంతో వ్యవసాయ పనులు చేయడానికి కూలీలు వస్తున్నారు. మహారాష్ట్ర లోని పలు పల్లెల్లో స రైన పంటలు లేక వ్యవసాయ కూలీలకు పనులు లేక ప స్తులు ఉండాల్సి వస్తున్నదని కూలీలు వాపోతున్నారు. వారానికి రెండు రోజులు కూడా అక్కడ పనులు దొరక డం లేదని చెబుతున్నారు. దీంతో కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. వ్యవసాయం చే ద్దామన్నా అక్కడ భూములు లేవు. ఉన్నా వాటికి సాగునీరు, కరెంటు ఉండదు. దీంతో బీళ్లుగా ఉంటాయి. గోధుమ లాంటి పంటలు వేసుకుంటే మిషన్లతోనే పనులు చేసుకుంటున్నరు. ఇక కూలీలకు కూలి ఎక్కడ దొరుకుతుంది. మంచిర్యాల జిల్లా లోని పలు మండలాలకు వం దలాది మంది మహారాష్ట్రలోని నాందేడ్ , కిన్వట్ సమీప గ్రామాలకు చెందిన కూలీలు వలస వచ్చారు. నెన్నెల, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, బెల్లంపల్లి మండలాలోని గ్రామాలకు 'మహా' కూలీలు డేరాలు వేసుకొని పిల్లల తో సహా నివాసం ఉంటున్నారు. ఇక్కడ పత్తి తీయడాని కి, మిర్చి కోయడానికి వందలాది మంది ఏటా వస్తుంటారు. 24 గంటల పాటు కరెంటు ఉండడంతో పాటు రైతులకు ప్రభుత్వం సాయం చేస్తుండడం పండిన పం ట అమ్ముకోవడానికి స్థానికంగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాయి. అందుకోసమే రైతులు ఇష్ట పడి వ్యవసాయం చేస్తునారు.



పత్తి తీస్తున్న వలస కూలీలు

### అక్కడ పనే లేదు..

మహారాష్ట్రలో ని పల్లెల్లో పనులు దొరకడం లేదు. మంచిర్యాల జిల్లాలో ఈ యేడు. మొత్తం 3 లక్షల 13 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. అందులో వరి 1లక్ష 57వేల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా, 1 లక్షా 51వేల 800 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. పత్తిలో కలుపు తీసేందుకు, మందులు పిచికారీ చేసేందు కు పత్తి తీయడానికి కూలీలు ఎక్కువగా అసవరం ఉం టుంది. వరిలో కూడా నాట్లు వేయడం, కలుపు తీ యడం, వరి కోతలు చేపట్టడానికి కూడా కూలీలు అవసరం ఉంది. పత్తి తీయడానికి కిలో పత్తికి రూ. 10 ఇస్తున్నారు. ప్రతి రోజు ఒక్క కూలీ కనీసం యాభై నుంచి అరవై కిలోల వరకు పత్తి తీస్తుంటారు. దాంతో వారికి రోజుకు రూ . ఐదు వందల నుంచి ఆరు వందల వరకు కూలీ లభిస్తుంది. దాదాపు మూడు నెలల పాటు నిత్యం కూలి వస్తుంది. కుటుంబంలో దంపతులిద్దరూ కలిసి దా దాపు రూ.12 వందల వరకు సంపాదిస్తుంటారు. ఇక పిల్లలు కూడా ఉంటే వారు కూడా దాదాపు మూడు నుంచి నాలుగు వందలు సంపాదిస్తుంటారు. ఇలా నెల కు కనీసం ప్రతి కుటుంబం రూ. 30 వేలకు పైగానే సంపాదిస్తారు. మూడు నెలల పాటు ఇక్కడ కూలీ పని చేస్తే కనీసం రూ 1 లక్ష వరకు పోగు చేసుకొని తిరిగి మ హారాష్టకు పయనమవుతారు. ఇదంతా జరగడానికి తెలంగాణ పల్లెల్లో పంటలు మూడు కాలాల పాటు పండడమే.

### ఇక్కడి పనికోస మే వస్తున్నం..



మా ప్రాంతంలో ఎక్కువ కూలి దొరకదు. దొరికినా నెలకు మూడు, నాలుగు రోజులే పని ఉంటది. పని కోసం రోజూ ఎదురు చూస్తాం. వ్యవసాయ కూలీగా పనులు చేసుకొనే మాలాంటి వాళ్లకు అక్కడ ఏ పనీ ఉండదు. వ్యవసాయం చేసుకుందామన్నా గుంట భూమి కూడా లేదు. ఎక్కువగా అడవులు, గుట్టలు ఉన్నయ్. కరెంటు ఉండదు. పంటలు పండవు. ఇగ అందుకే పనుల కోసం ఎక్కువగా పట్టణాలకు వలస పోతుంటరు. ప్రస్తుతం తెలంగాణలో ఎక్కువగా పనులు దొరుకుతున్నయ్. అందరం ఇక్కడికే వస్తున్నం. ఇక్కడ రైతులకు సర్కారు మంచిగ సాయం చేస్తున్నది. పంటలు బాగా పండిస్తున్నరు. కూలి కూడా మంచిగ ఇస్తరు. అందుకే పిల్లలతో కలిసి ఇక్కడికి వచ్చినం. రోజు పత్తి తీయడానికి పోతున్నం. ఇప్పుడైతే రోజుకు ఆరు వం దలకు పైగా కూలీ వస్తున్నది. రెండు మూడు నెలల పాటు పనులు చేస్తాం.

**-కిషన్, వ్యవసాయ కూలీ (నాందేడ్ జిల్లా)**

### 400 కిలోమీటర్ల నుంచి వచ్చినం..



పొట్ట కూటి కోసం ముల్లే మూట పట్టుకొని 400 కిలో మీటర్ల దూరం నుంచి నెన్నెలకు వచ్చినం. మాది అటవీ ప్రాంతం. మా రాష్ట్రంలో పట్టణాలకు పోయి నా అంత పని ఉండదు. మాకు భూములు లేవు. ఉన్నవాళ్లు మిషిన్లతో పనులు చేయిస్తున్నరు. ఇగ అక్కడ మాకు పని దొరకడం లేదు. అందుకే పని వెతుక్కుంటూ ఇక్కడిదాకా వచ్చి నం. మా ఊరు నుంచి 20 మందిమి వచ్చినం. పత్తి తీయడానికి వచ్చినం. పత్తి తో పాటు ఇతర పనులు కూ డా చేస్తాం. మా కుటుంబంలో నల్గురం వచ్చి నం. రోజుకు రెండు వేలకు పైగా సంపాదిస్తున్నం. మా కుటుం బం గడవాలంటే ఈ పనులే దిక్కు.

**-భజరంగ్ (వలస కూలీ)**

---

## గణేశ్ మండపం పనులు ప్రారంభం

- రూ. 4లక్షల విరాళాలతో నిర్మాణం

శ్రీరాంపూర్, నవంబర్ 19: శ్రీరాంపూర్ ఆర్కే 6 గుడిసెల్లోని హిమ్మత్‌నగర్‌లో శ్రీ సిద్ధి బుద్ధి గణేశ్ మండలి మండపం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. గణేశ్ మండలి అధ్యక్షుడు బొంగోని రాజమౌళి మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏండ్లుగా ఆర్కే 6 గుడిసెల్లోని సిద్ధి బుద్ధి గణేశ్ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ. 4 లక్షలతో శాశ్వత మండపం నిర్మాణ చేపడుతున్నట్లు తెలిపారు. భక్తుల విరాళాలతో నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు హరిప్రసాద్, కమిటీ ప్రధాన కార్యదర్శి కే ఆగయ్య, కోశాధికారి వెంకటేశ్, మొగిళి, సభ్యులు బొడ్డు లచ్చన్న, వనపర్తి రాజేశ్, బక్కయ్య, మాజీ సర్పంచ్ గుంట జగ్గయ్య, సంపత్, గాదాసు రాజు, తలారి రాజు తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## స్టేడియంలో సౌకర్యాల కల్పనకు కృషి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 19: స్టేడియంలో సౌకర్యాల కల్పనకు కృషి చేశానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక జేఎల్ఎన్ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారులను కలిసి ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేడియంలో సౌకర్యాల కల్పనకు సింగరేణి అధికారులతో గతంలో మాట్లాడానని, టెండర్ ప్రాసెస్‌లో ఉన్నట్లు తెలిపారు. 8వ కాలనీ స్టేడియంలో ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. క్రికెట్ క్రీడాకారుల ప్రాక్టీస్ కోసం నెట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కులు, జిమ్ములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి నుంచి స్టేడియంలో షుగర్ వైద్య పరీక్షలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి పట్టం కట్టాలని కోరారు. నాయకులు మాదాసు రాంమ్మూర్తి, పీటీ స్వామి, కౌటం బాబు, దేవరాజ్, నాగభూషణం, శ్రీహరి, తోకల రమేశ్, మల్లేశ్, కళావతి తదితరులున్నారు.



స్టేడియంలో వాకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## కార్మిక వాడల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నాగార్జునకాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

సీసీసీ నస్పూర్, నవంబర్ 19: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కార్మిక వాడల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ కుర్మిళ్ల అన్నపూర్ణా మోహన్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని నా గార్జునకాలనీలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తూ ప్రచారం కొనసాగించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని, వారసత్వ ఉద్యోగాల స్థానంలో కారుణ్య ఉద్యోగాలు కల్పించి యువతకు ఉద్యోగాలు కల్పించడంతో సంస్థ యువ కార్మికులతో కళకళలాడుతోందన్నారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబ స భ్యులు బీఆర్ఎస్‌కు ఓటే వేసి గెలిపిస్తే మరిన్ని హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, డీకొండ అన్నయ్య, కాశీరావు, రిక్కుల గోపాల్‌రెడ్డి, నీలం సదయ్య, అన్వేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నీరటి లచ్చన్న, కౌన్సిలర్ బండి పద్మ, నాయకులు రాజేశం, చిట్టంపల్లి నరేశ్, కుర్మిళ్ల సాయి, తదితరులున్నారు.